www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 16, అక్టోబర్ 2024 | పేజీలు: 04



# వనపర్తిలో స్కై సెవెన్ రెస్టారెంట్ ప్రారంభం




• రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**వనపర్తి జిల్లా కేంద్రంలోని కోట** మైసమ్మ గుడికి ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన స్కై సెవెన్ రెస్టారెంట్‌ను సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, హిందీ పండిట్ కళాశాల యజమాని దివంగత యాసిన్ తనయుడు సైఫుద్దీన్ (హకీం) వివిధ రకాల రుచులతో కూడిన వెజ్, నాన్ వెజ్ రెస్టారెంట్ తో పాటు ఇరానీ చాయి హోటల్ ప్రారంభానికి ఎమ్మెల్యే మేఘారెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ కు వెళ్లి రిబ్బన్ కట్ చేసి హోటల్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే రాకతో హోటల్ ప్రాంగణం అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, బంధుమిత్రులు, భోజన ప్రియులతో కిక్కిరిసిపోయి ఎమ్మెల్యేతో ఫోటోలు దిగేందుకు పోటీలు పడ్డారు. కాగా హోటల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి రెస్టారెంట్ యజమాని సైఫుద్దీన్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి మిగతా 2లో..







## ఝాన్సీ రెడ్డికి కాంగ్రెస్ నాయకురాలు పరామర్శ..

2

# కుక్కల స్వైర విహారం

## తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆరుగురు కుక్క కాటుకు గురి..






తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–అక్టోబర్ 15:

**పట్టణ కేంద్రంలోని ఎస్సీ** కాలనీకి చెందిన నలుగురు,బీసీ కాలనీకి చెందిన ఇద్దరు కుక్క కాటుకు గురి కావడంతో 3సంవత్సరాల నుండి 4సంవత్సరాల వయసు గల ఇద్దరికీ, 30 సంవత్సరాల వయస్సు పైబడి ఉన్న ఒకరికి హాస్పటల్ సిబ్బంది యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని, అలాగే మరొక ముగ్గురికి గ్రేట్ మూడు మిగతా 2లో..

# వనపర్తిలో స్కై సెవెన్ రెస్టారెంట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సుమారు అర్ధగంట పాటు హెూటల్ లో కూర్చుని స్నాక్స్, ఇరానీ చాయి సేవించి హెూటల్ నిర్వాహకుల ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వంట మాస్టారు చేసిన చికెన్, మటన్ దమ్ బిర్యాని, ధమ్ కా మురిగి వంటి వివిధ రకాల నాన్ వెజ్ ఐటమ్స్ భుజించి భోజన ప్రియులు ఫిదా అయ్యారు. అనంతరం తన ఆహ్వానాన్ని మన్నించి హెూటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్నేహితులకు సైఫుద్దీన్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దివంగత యాసీన్ తనయులు నయీమ్, షంషుద్దీన్, ఫసియుద్దీన్, నసీరుద్దీన్, మతీన్ లతోపాటు మునిసిపల్ చైర్మన్ మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, రహీం, బి.కృష్ణ, శివా రెడ్డి, సలీం, అజీమ్, వసీం, రజాక్, భాస్కర్, కళాధర్, ఆర్ వి. ఆనంద్ గౌడ్, రవి, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, మురళీధర్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణమూర్తి, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కుక్కల స్వైర విహారం



(మొదటి పేజీ తరువాయి..)

గాయాలు కావడంతో వారిని వెంటనే మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి ఇమ్యూనోగ్లోబిన్ ఇంజక్షన్ కొరకు 108 వెహికల్‌లో పంపించడం జరిగిందని యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నదని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశామని వారు తెలిపారు. రోజు రోజుకు బాధితుల సంఖ్య పెరుగుతున్నదని వాటి నివారణకు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు శీఘ్రగతిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.





# ఝాన్సీ రెడ్డికి కాంగ్రెస్ నాయకురాలు పరామర్శ

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 15:** ఇటీవల తోర్రూరు పట్టణ కేంద్రంలోని కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు స్టేజి కూలి గాయాల పాలై హైదరాబాదులోని స్వత నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని కలిసి సోమవారం పరామర్శిచిన వారిలో మహిళ బ్లాక్ మండల అధ్యక్షురాలు పింగళి ఉష, వెలుగు మహేశ్వరీ,తాటికాయల రాణి కందిమల్ల అనిత వడ్లకొండ యశోద, చిట్యాల గ్రామం బ్లాక్ ఉపాధ్యక్షురాలు వల్లపు లావణ్య,దాసరి స్వాతి, మడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పనికర ఉపేంద్ర,వెలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ దీకొండ రాధిక,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదిలి ప్రజా సంక్షేమం కోసం వారు ఎంతోకాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆపదలో ఆదుకునే వారి మంచితనమే వారిని పెను ప్రమాదం నుండి తప్పించాయన్నారు.



# విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి-అక్టోబర్ 15:** కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, బల్పాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా సెలవులు ముగిసినందున విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలకు, హాస్టళ్లకు వస్తున్న క్రమంలో తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, డైనింగ్ హాల్స్, స్టడీ రూమ్స్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, విద్యుత్, తదితర అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలనీ వార్డెన్లు, ప్రిన్సిపల్ లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, వివరాలు సేకరించి జ్వరం సర్వే నిర్వహించాలని, గ్రామ స్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు,శ్యామ్, మ్యామ్,వారికి పౌష్టిక ఆహారం అందించాలని, విలేజ్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రతీ రోజు పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలని, విద్య, వైద్యం, సానిటేషన్, ఆరోగ్యం తదితర సౌకర్యాలపై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.




# చట్టాలపై అవగాహన సదస్సు

- డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య అన్నారు. వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జగత్ పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు అప్పు తీసుకునేటప్పుడు, తిరిగి చెల్లించేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలని ప్రామిసరీ నోటు లేదా చెక్కు లాంటివి తీసుకోవాలని వాటిపై తేదీ సంతకాలు లేనిపక్షంలో చట్టపరమైన ఇబ్బందులు ఏర్పడతాయని అవగాహన కల్పించారు. ప్రామిసరీ నోట్ కాల పరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని అందుకు అనుగుణంగా ఇచ్చిపుచ్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన కాగితాలు లేని పక్షంలో వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఆ తర్వాత అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని బాల్యవివాహాలను ప్రోత్సహించినచో ఇరువురి తల్లిదండ్రులతో పాటు పెళ్లి చేసిన పూజారి ఫోటోగ్రాఫర్ పెండ్లికి హాజరైన పెద్ద మనుషులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి లోక్ అదాలత్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్‌లో గులాబీకి పూర్వ వైభవం రావాలి

- కేటీఆర్‌ను కలిసిన టిఎన్ శ్రీనివాస్
- కేటీఆర్‌తో కంటోన్మెంట్ సమస్యలపై టిఎన్ ప్రత్యేక చర్చ



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-అక్టోబర్ 16:** కంటోన్మెంట్‌లోని రాజకీయ సమస్యలపై మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసనసభ్యులు కేటీఆర్‌ను కలిసిన, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టిఎన్ శ్రీనివాస్. ఈ సందర్భంగా టిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాజకీయ సమస్యలపై చాలా సేపు మాట్లాడడం జరిగిందని తెలిపారు. కంటోన్మెంట్లో గులాబీకి పూర్వవైభం తీసుకువచ్చేలా మంతనాలు జరిపినట్లు చెప్పారు. స్థూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టి.ఎన్‌తో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# నిద్రలోనే విధులు..

- ప్రాథమిక ధవాఖానలో కునుకుతీస్తున్న డాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్నా రోగులు

**నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి, రాయపర్తి శ్రవణ్:** రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్యూటీ చేయాల్సిన డాక్టర్లు నిద్రపోతున్నారు. నిద్ర కోసమే డ్యూటీకి వస్తున్నట్లు డాక్టర్ ఛాంబర్ లో ప్రధాన వైద్యాధికారి రోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



పలు రకాల అనారోగ్య సమస్యలతో మేము ధవాఖాన కు వస్తే పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని బాధపడుతున్నారు. డాక్టర్లను ప్రశ్నించే ధైర్యం లేక నర్సులు ఇచ్చిన రంగు రంగుల గోలీలను తీసుకొని ఇంటి బాటపడుతున్నామని చెప్తున్నారు. రాయపర్తి గ్రామానికి చెందిన ఉబ్బని కుమార స్వామి వైద్యం కోసం హాస్పిటల్ కి వెళ్ళగా మెడికల్ ఆఫీసర్ మంచి నిద్రమత్తులో ఉండడం కనిపించింది. ధవాఖానకు ఆరోగ్య సమస్యలతో వచ్చిన రోగులను పట్టించుకోకుండా కునుకుతీస్తున్నటువంటి డాక్టర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని బాధితులు బాధపడుతూ వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఓటర్ జాబితా కొనసాగింపు కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రం



## విద్యార్థి భవిష్యత్తుకు వీఆర్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి

**చైర్మన్ మొలుగూరి యాకయ్య గౌడ్**

**రానున్న తరాల భవిత భవిష్యత్తుకు బాసటగా వి ఆర్ ఫౌండేషన్ : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

**విద్యార్థి భవిష్యత్తుకు వి ఆర్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి :పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి**

**పేదరికంలో ఉన్న విద్యార్థికి పిఆర్ ఫౌండేషన్ చేయూత : బిజ్జాల. సోమన్న మాజీ ఎంపిటిసి బురాన్ పల్లి**

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 15

పాలకుర్తి నియోజకవర్గం లోని బురాన్ పల్లి గ్రామానికి చెందిన బాలే ఎల్లయ్య ఎల్లమ్మ దంపతుల కుమార్తెకు సంగారెడ్డి కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చిన సంగతి తెలుసుకున్న విఆర్ ఫౌండేషన్ చైర్మన్ పేదరికంలో ఉన్న అమ్మాయికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక. సత్యనారాయణ బాలె. రమ్యను అభినందించడం జరిగినది. విద్యతోటే పేదరికంలో ఉన్న కుటుంబాలు మారుతాయని అలాగే ఒక విద్య కుసుమాన్ని అభినందించిన ఎంఈఓ పోతుగంటి. నరసయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని. కుమారస్వామి మాజీ ఎంపీపీ కారుపోతుల.శ్రీనివాస్ మాజీ ఎంపీపీ గడ్డం. యాక సోమయ్య మాజీ ఎంపిటిసి ముత్తారం బొమ్మగాని. భాస్కర్ యాదవ సంఘం నాయకులు సలేంద్ర. శ్రీనివాస్ యాదవ్ బిజ్జల. సోమన్న మాజీ ఎంపిటిసి బురాన్పల్లి ఎంఈఓ పోతుగంటి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ న్యాయవాది ఎన్. హరీష్ కుమార్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ : 15

నేడు, న్యాయవాది ఎన్. హరీష్ కుమార్ 2024 పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నోటిఫికేషన్ పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రం సమర్పించారు. 1955 పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికల నిర్వహణ నియమాలు ప్రకారం సెప్టెంబర్ 30, 2024న ఇచ్చిన నోటీసులో అన్ని పట్టభద్రులు కొత్తగా నమోదు చేసుకోవాలని పేర్కొంది, దీనికి సంబంధించిన అభ్యంతరాలను ఆయన తన వినతిలో వివరించారు.

31(3) నియమం ప్రకారం, పట్టభద్రుల ఓటర్ జాబితాను ప్రతి ఎన్నిక ముందు సవరించాల్సి ఉంటుందని, కానీ కొత్తగా పూర్తి జాబితాను తయారు చేయడం ఆ నియమానికి వ్యతిరేకమని న్యాయవాది హరీష్ కుమార్ పేర్కొన్నారు. జాబితా సవరణ అంటే కొత్త పట్టభద్రులను జోడించడం, అర్హత లేని వారిని తొలగించడం మాత్రమే. కానీ ప్రతి ఎన్నికలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి రావడం అనవసరం అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రాధాన్యాంశాలు:

1. పాత ఓటర్ లిస్టును అలాగే ఉంచి కొత్త ఓటర్లను మాత్రమే చేర్చుకొని జాబితాను సవరించాలి.



2. తిరిగి రిజిస్ట్రేషన్ చేసే విధానం పట్టభద్రులపై అదనపు భారం వేస్తుంది, ముఖ్యంగా ఉన్నత విద్యలు పొందిన ఉద్యోగులు మరియు బిజీ జీవితాల్లో ఉన్న వారు. ఒకసారి పట్టభద్రుడు అయ్యాక ఆయన జీవితాంతం అర్హత గలవాడవుతాడు కాబట్టి మళ్లీ మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం అవసరం లేదు.
3. అనవసరమైన ఖర్చు %–% ప్రతి ఎన్నికకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయడం వల్ల అధిక వనరులు వృథా అవుతున్నాయి. ఉన్న జాబితా కాపాడి, కొత్త పట్టభద్రులను మాత్రమే చేర్చడం ద్వారా ఇది తగ్గించవచ్చు.
4. పట్టభద్రుల రిజిస్ట్రేషన్లు తగ్గిపోవడం %–% ప్రతి ఎన్నికలో కొత్తగా నమోదు చేసుకోవడం వల్ల పట్టభద్రుల రిజిస్ట్రేషన్లు తగ్గుతున్నాయి. చాలా మంది పట్టభద్రులు, ముఖ్యంగా బిజీ జీవనశైలి గల వారు, ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనడం తప్పుకుంటున్నారు.

ప్రతిపాదనలు:

లి గతపు ఓటర్ జాబితా ను కొనసాగిస్తూ, కొత్త పట్టభద్రులను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడం మాత్రమే చేయాలి.

లి బూత్ స్థాయి అధికారులను (%దీూా%) నియమించి, కొత్త పట్టభద్రులను గుర్తించి, వారి వివరాలు నమోదు చేయడం ద్వారా సులభమైన

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

**ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి**

**మీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేయండి**

**నాచారం సీఐ రుధ్వీర్ కుమార్**

నాచారం, నేటి ఫోకస్ న్యూస్:

నాచారం సిఐ రుధ్వీర్ కుమార్, ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి తో కలిసి ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి ఆటో యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ దినదినం పెరుగుతున్న ట్రాఫిక్ వల్ల ఎక్కడో ఒకచోట యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయని, అలా జరగడానికి కారణాలు రాంగ్ రూట్లో ప్రయాణించడం, మద్యం తాగి వాహనం నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం , అజాగ్రత్తతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రమాదాలకు దారి తీసే చర్యలను



వివరించారు. ప్రయాణికులను, ముఖ్యంగా పాఠశాల పిల్లలు తీసుకు వెళ్లేటప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ మీ పైన ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మెగా రెడ్డి మంగళవారం పరామర్శించారు. రేవల్లి మండలం బండరావిపాకుల గ్రామానికి చెందిన బక్కయ్య నాగమ్మ దంపతులు కరెంట్ షాక్ తో మృతిచెందగా వారి కుటుంబీకులను పరామర్శించి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన పోశయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి భాస్కర్ హైదరాబాదులో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబీకులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి మృతిచెందగా ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 10న మద్దిగట్ల గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబీకులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేవల్లి మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, సత్యశీల రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామికి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి అవార్డు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 15

డివిజన్ కేంద్రానికి చెందిన సామాజికవేత్త,సాహితీవేత్త దొనికెన కుమారస్వామికి ఏపీ జే అబ్దుల్ కలాం స్ఫూర్తి అవార్డు దక్కింది. మంగళవారం హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్,నెల్లూరు వారు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కుమారస్వామి ఈ అవార్డును అందుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళీ మనోహర్ రాజు అధ్యక్షతన



నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు,బీఆర్ఎస్ సభాపక్షనేత సిరికొండ మధుసూదనాచారి చేతులమీదుగా కుమారస్వామి అవార్డును అందుకున్నారు.గత మూడు దశాబ్దాలుగా సాహిత్య పరంగా, విద్యా పరంగా చేస్తున్న సేవకు గాను దొనికెనకు ఈ అవార్డు లభించింది. ఏపీ జే అబ్దుల్ కలాం పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషా కవులు, కళాకారులు, సామాజిక,సేవా రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురికి అవార్డులను బహూకరించి సన్మానించారు.మహానుభావుడు, అరుదైన గొప్ప మానవతా మూర్తి ఏపీ జే అబ్దుల్ కలాం పేరుతో ఇచ్చిన ఈ స్ఫూర్తి అవార్డు నాకెంతో ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా మరింత బాధ్యతను పెంచిందని దొనికెన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రత్యక్షంగా,వివిధ దేశాలలో ఉన్న తెలుగు కవులు ఆన్ లైన్ ద్వారా అప్రత్యక్షంగా ఎంతో మంది కవులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**ఫోకస్ నుస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) అక్టోబర్ : 15**

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట ఆర్టీసీ బస్టాండ్ లో మోమిన్ పేట పోలీస్ స్టేషన్ మోమిన్ పేట ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సైబర్ నేరాల పట్ల అవగాహన, అదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బంది ప్రయాణికులకు సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, బస్సులో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల



అప్రమత్తంగా ఉండాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు కానిస్టేబుల్స్ సాయికుమార్, మల్లేశం పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి 5లక్షల చెక్కు అందజేత

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణం 10వ, వార్డు నాగవరం కు చెందిన మంగలి కృష్ణయ్య గతంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి బాధిత కుటుంబానికి 5 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో బతుకమ్మ సంబరాలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ :15**

సదాశివపేట మండలంలోని బొబ్బిలి గ్రామములో సోమవారం రాత్రి బతుకమ్మ పాటలు ఆడబిడ్డల ఆటలతో ఎటుచూసిన సందడిగా కనుల విందుగా ఏర్పడింది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువతులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. మహిళలు ఇంటి ముందు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడారు. అనంతరం గ్రామం తరపున మహిళలు, స్త్రీలు బతుకమ్మలన్నింటిని ఒక



దగ్గర పేర్చి యువతులు, మహిళలు కోలాటాలతో



బతుకమ్మ డీజే పాటల డాన్సులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను బొబ్బిలిగామ గ్రామం తరపున నిర్వహించుకోవడం జరిగింది. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూర్చివాడ బీరయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్, ఉప సర్పంచ్ పెద్ద గొల్ల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మసూద్, ఉపాధ్యక్షులు శ్రీశైలం టిఆర్ఎస్ పార్టీ, గ్రామ యువ నాయకులు గ్రామ పెద్దలు, స్త్రీలు, మహిళలు అందరి సమక్షంలో జరుపుకోవడం జరిగింది.

# అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించి శత్రుదేశాలను వనికించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, టెలికం బోర్డు మెంబర్ తైలం శంకర్ ప్రసాద్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్, మునిసిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు సత్యం సాగర్ లక్ష్మీ రవి యాదవ్ సుమిత్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

**-ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన వాల్మీకులు**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి వాల్మీకి సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం పార్టీలకు అతీతంగా వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి స్థలం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా



వాల్మీకి నాయకుల విజ్ఞప్తి మేరకు స్థల కేటాయింపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు నారాయణ బోయ మురళి ఉమ్మల్ల రాములు దేవన్న నాయుడు సింగోటం నాయుడు ఎర్ర రవి వెంకటేష్ రాఘవేంద్ర రవి విష్ణు తదితరులు పాల్గొన్నారు.